ఆంధ్రపత్రిక ✱ సారస్వతానుబంధం

1951 సం॥ ఏప్రిల్ 14-వ తేదీ, శనివారము

1

మణిపురసంస్థానం బర్మా భారత దేశాల సరిహద్దునవున్న పర్వత ప్రాంతం దేశ భద్రత రీత్యా ముఖ్యమైన కీలకప్రదేశం ఇక్కడ కమ్యూనిస్టు ప్రాబల్యాన్ని అరికట్టడం, స్థానిక అధికారులను కలవరపెడుతున్న ప్రధాన సమస్య.

స్థానికప్రజలలో, ప్రభుత్వంపట్ల తీవ్రమైన అసంతృప్తి రేగుతున్నది, ప్రజలు త్వరితగతిని తగిన సంస్కరణలు రావాలని వాంఛించుతున్నారు సంస్థానేతరులైన అధికార వర్గాలంటే చాలా విద్వేషంగా వుంది, పారిశ్రామికంగా కావలసివున్న నూలు వగైరా ముడిసరకుల దిగుమతుల కొరతివల్ల పరిస్థితి క్షణక్షణ విషమించుతున్నది

సంస్థానంలో, కమ్యూనిస్టుపార్టీ ప్రభవించటం 1948 సెప్టెంబరులో బడిసారం, 100 మంది పళ్ళులకు మించివుండేవాళ్లుగాదు ఈ పార్టీమీద బహిష్కరణ లేకపోయినా ప్రభుత్వం ఈ పళ్ళులనందరినీ వేటాడుతూనేవుంది చాలామందిని పట్టుకుని జైల్లో వేశారు పార్టీనాయకుడు బిరావత్ సింగ్ ఇప్పటికి రెండు సంవత్సరాలుగా తప్పించుకుని అజ్ఞాతంగా తిరుగుతున్నాడు. అతన్ని పట్టుకున్నవారికి పదివేలరూపాయలు బహూకరించుతామని ప్రభుత్వం ప్రకటించింది

కమ్యూనిస్టులు దౌర్జన్యాలను ప్రోత్సహించుతున్నారని పోలీసువారి కథనాలు చెబుతున్నా, అదృష్టవశాత్తూ ఇక్కడ జరుగుతున్న దౌర్జన్యసంఘటనలుబహుకొద్ది భారత దేశమంతటిలోనూ ప్రశాంతప్రదేశంగా వున్న దనవచ్చు. మణిపుర సంస్థానంలో గ్రాసవాపారాల సమస్య తీవ్రంగా లేదు. ఆయుధచేత, ఇక్కడ కమ్యూనిస్టులు దౌర్జన్య కార్యక్రమాలను దిగితే తప్పకుండా దెబ్బతింటారు

ఇటీవల, రాజధాని ఇంఫాల్ నగరం చుట్టూ 15 మైళ్ల పరిధిలోవున్న 30 గ్రామాల్లోకి బయటినుంచి, కొంతమంది కమ్యూనిస్టులు ప్రవేశించినట్లు చెబుతున్నారు గత సంవత్సరం వీటిలో 15 గ్రామాలను కల్లోల ప్రాంతాలుగా ప్రకటించారు. ఇంకా ఇప్పటికి ఆరేడు గ్రామాలు అదేస్థితిలో వున్నయ్. కొన్ని ప్రదేశాలలో అదనపు పోలీసు దళాలను యేర్పాటు చేశారు శాలుసు స్థావరాలలో అస్సాం రైఫుల్ దళాలను అట్టిపెట్టారు. ఈ దళాలకు అత్యావశ్యకమైన స్థానికప్రజలను పెట్టుకోవుతున్నారు అస్సాంజైలునూ, వీటి పరిపాలనలను, ఇతర ప్రజోపయోగ వ్యవస్థలనూ సైనిక దళాల రక్షణక్రిందవుంచారు.

పోలీసువారి నివేదికలను బట్టే, గత సంవత్సరం పొడుగునా జరిగిన సంఘటనలు మూడు నాలుగు మించి లేవు ఈ సంఘటనలలో ఒక అస్సాం రైఫుల్ దళాల సిపాయీ, మరి అయిదుగురు ఇతరులూ చనిపోయారు ఒకసంపు ఒక పోలీసుదళంమీద యెగబడి నాలుగైదు తుపాకులు లాక్కున్నారు పోలీసువారికి పరాయిస్తున్నారనే అభిప్రాయంతో మరొక అయిదారుగుర్ని ఆయా ప్రాంతాలలో చంపివేశారు ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకూడా చనిపోయాడు

ఇలాంటి దౌర్జన్యాలన్నీటికీ కమ్యూనిస్టులే కారణమనీ, అంతేగాక, మామూలు నేరస్థుల వందర్ని ప్రోత్సహించి బందిపోటు చేయిస్తున్నారనీ, గత సంవత్సరంలో జరిగిన 25 బందిపోటు నేరాలకు కమ్యూనిస్టులే కారణమనీ పోలీసువారు అంటున్నారు కాని యీ అభిప్రాయాన్ని స్థానికంగావున్న కాంగ్రెస్, సోషలిస్టు వగైరా ఇతర రాజకీయ పార్టీలేవీ ఆమోదించటంలేదు కమ్యూనిస్టులను అరికట్టాలనే ఆదుర్దాలో పోలీసువారు ప్రతిదాన్నీ కమ్యూనిజంక్రిందనే భావిస్తున్నారని వీరంటున్నారు దీంతో మామూలు నేరస్థులే కమ్యూనిస్టులమంటూ బహిరంగంగా బయలుదేరి, ప్రజలను భయపెట్టి విచ్చలవిడిగా దోపిడీలుచేసే పరిస్థితి కలిగింది

అజ్ఞాతంలో వున్న బిరావతసింగ్ బర్మా కమ్యూనిస్టుల సహాయాన్ని పొందటానికి కూడా ప్రయత్నించుతున్నాడని పోలీసువారంటున్నారు

మణిపూర్ వైశాల్యం 8600 చదరపు మైళ్లు జనాభా 579000 గత ప్రపంచయుద్ధంలో జపానువాళ్లు ఇంఫాల్‌కు 9 మైళ్ల చేరువ వరకూ వచ్చారు దాంతో, స్థానికంగా ఉన్న చాలామంది ప్రజలకు, ముఖ్యంగా, పర్వతి ప్రాంతాల ప్రజలకు పుష్కలంగా ఆయుధాలు చేజిక్కినై

ప్రజలనుంచి యీ ఆయుధాలను వశంచేసుకోవటానికి పోలీసువారు ఇప్పటికి 18 మాసములనుంచీ ప్రయత్నించుతున్నారు మొత్తం ఇంతవరకు 8,000 ఆయుధాలను వశపరుచుకున్నారు వీటిలో రైఫిల్, స్టెన్‌గన్సువగైరా పెద్ద ఆయుధాలుకూడా చాలా వున్నయ్ 70 వేలరౌండ్లతూటాలుకూడా పట్టుకున్నారు ఇంకా, ఇలాగే అనేక ఆయుధాలను దినదినం వశంచేసుకుంటున్నారు ప్రజలవద్ద యింతవిస్తృతావధిలో ఆయుధాలున్నా, తీవ్రమైన కల్లోలాలు వ్యాపించకపోవటం గమనించదగినవిషయం

ఆర్థికపరిస్థితి

ఆర్థికంగా, భారతదేశపు యితరప్రాంతాలన్నిటికంటే యీ సంస్థానస్థితిగతులు బాగున్నాయని చెప్పవచ్చు వ్యవసాయమే ముఖ్యవృత్తిగాగల ప్రదేశమేఅయినా, భూమిలేని రైతులూ, పరిమితిలేని కట్టుబళ్ళూ ఈ వగైరా సమస్యలేమీలేవు ఇటీవల, చెదురువాటుగా ఒకనాలుగుగ్రామాలను తీసుకుని వ్యావసాయిక పరిస్థితులను పరిశీలించటం జరిగింది. ఆ పరిశీలనలో మొత్తం 451 కుటుంబాలకూ భూమిలేకుండావున్న కుటుంబం ఒక్కటి మాత్రమే తేలింది

మణుగు ఒక్కింటికి రు 7-8-0 యిస్తే మంచిరకంబియ్యం దొరుకుతవి మరీకొటకం రోజులైనా రు 11-0-0 లకు మించిధరవుండదు ఇంటింటికి పెరటితోటవుంటుంది వీటిలో బంగాళాదుంపలు, కాబేజివగైరా కూరలన్నీ పుష్కలంగా పెరుగుతై కుటుంబానికి కావలసిన గడ్డలన్నీ యేయిల్లాలి కాయిల్లాలు స్వయంగా సేసుకుంటుంది తాము సేసుకున్న గడ్డల్లో మిగులును కొన్ని మిగుల్చుకుని విడిగా అమ్ముకుంటూ కూడా వుంటారు గృహనిర్మాణ పరికరాలు, ముఖ్యంగా, వెదురు, రెల్లు ఇలాంటివి విరివిగా, చవుకగా, దొరకుతాయి ఏరోడ్డు ప్రక్కన చూచినా జపానువాళ్లు వదిలిపెట్టిపోయిన విరిగిపోయిన వాహన సామగ్రి కావలసినంత కనుపించుతుంది ఈ యినుముతో వ్యవసాయానికి కావలసిన యినప పనిముట్లన్నీ తేలికగా తయారుచేసుకుంటున్నారు

ఇతర ప్రాంతాలతో పోల్చిచూస్తే, ఇక్కడ భూమిసిస్తు చాలాతక్కువ ఎకరాకు రు 4-8-0 వ్యవసాయ దారుల్లో నూటికి 84 మందికి యింతోఅంతో భూమి వుంది ఇతరుల భూముల్ని సాగుచేసినా పంటలో మూడోవంతుకుమించి కౌలుయివ్వక్కర్లేదు. మంచి సారవంతమైనభూమి, అయినా రెండోపంట పండించే అలవాటు లేదు. తేలికగా రెండోపంటనుకూడా పండించుకునే సావకాశంవుంది ప్రభుత్వం ఇటవలగా, రెండోపంట పండించవలసిందిగా రైతులను ప్రోత్సహించుతున్నది ఈప్రాంతం గత సంవత్సరం, 60 వేల మణుగుల బియ్యాన్ని ఎగుమతి చేసింది

పర్వతి ప్రాంతాలలో "ఝూమింగ్" పద్ధతి వ్యవసాయం అలవాటులోవుంది, అంటే పర్వతి సానువులను తగలబెట్టి ఆ బూడిద నేలమీద, రకరకాలవిత్తనాలూ, కలగాపులగంగా నుచ్చెత్తి చల్లుతారు. ఏ పైరు కోతికొస్తే దాన్నల్లా కోసుకుంటూ వుంటారు రెండు మూడు సంవత్సరాలయాక యీ క్షేత్రాన్ని ఇలా బంజరుగా వదిలేసి, మరో పర్వతి ప్రాంతాన్ని తగులబెట్టి, అక్కడ వ్యవసాయం ప్రారంభించుతారు

శృతిమించిరాగాలపడుతున్న మణిపుర సంస్థాన పరిస్థితి

అధునాతనాంధ్ర వాఙ్మయ సముద్ధారకుడు

కీ॥ శే॥ నాగేశ్వరరావు పంతులుగారు

"ఏకం సత్ విప్రాః బహుధా వదంతి"— బ్రహ్మపదార్థం ఒకటేఅయినా, ప్రాజ్ఞులైనవారు వివిధ నామములతో కీర్తించుచున్నారు అలాగే కళాప్రపూర్ణులైన శ్రీ నాగేశ్వరరావుపంతులు గారిని కేవలం, ఆంధ్ర వాఙ్మయ సముద్ధారకుడుగా పేర్కొనవలసివున్నా, దేశోద్ధారకుడనీ, విశ్వదాతఅనీ పలువురుపలురీతులుగాఆశ్వాసించుచున్నారు పంతులుగారి చరిత్రచిట్టూ అలుముకొనివున్న తిక్కవధార్మికసంఘటనలన్నీ విజ్ఞాన పరిపుష్టమైన పంతులుగారి సౌశీల్యముయొక్క సహజ ఫలితములైన యాదృచ్ఛిక సన్నివేశాలేగాని, ప్రయత్నపూర్వకములైన ధార్మికతా ప్రదర్శనములు కావు, వారి రాజకీయ త్యాగములు కూడా అలాంటివే వీటన్నిటిలోనూకూడా, కేవలం సామాన్య మానవధర్మ నిర్వహణ బాధ్యత ఒక్కటే ఉపలక్షింపబడినట్టు కనుపించుతుంది

ఈ జాతికి విజ్ఞానవైతన్యాన్ని కలుగజేయుట యొక్కటే వారి పరమాశయమైనట్టు వారిరచనలనుంచే మనకు అనేక నిదర్శనాలు కనుపించుతున్నై.

విజ్ఞాన విరహితమైనజాతిని యేవిధంగానూ ఉద్ధరించే సావకాశం లేదని వారు గ్రహించారు. చైతన్య విరహితమైన స్థాణువును మేల్కొల్పటం అసంభవకార్యం అందుచేత విజ్ఞాన ప్రాణప్రతిష్ఠ చేయటం ఏకైకకర్తవ్యమని నిర్ణయించుకున్నారు సమస్త పునరుద్ధరణ కార్యక్రమాలకూ విజ్ఞానం ప్రప్రథమ ప్రాతిపదికగా విశ్వసించి, ఆకార్యభారాన్ని తమమీద వేసుకున్నారు ఎత్తిన లేఖిని దించకుండా, అర్ధశతాబ్దిపాటు నిరంతర దీక్షగా వాఙ్మయసేవను నిర్వహించి కృతకృత్యులైనారు తాము ఇలా, వాఙ్మయోద్ధరణకుపూనుకోవటంలో తమకు గల పరమాశయమేమిటో, పంతులుగారు అనేక పర్యాయములు వివరించారు.

'పునర్నిర్మాణ భారమును వహించెడి భాగ్యముగల యువకులు, భారనిర్వహణ సామర్థ్యమును బడయుటకై ఆత్మపరిశోధనము చేసుకొనుట అవసరమై యున్నది పునర్నిర్మాణ సాధనమునకు బాహ్యసాధనముల వలెనే, ఆంతరంగిక సాధనమునూ ఆవశ్యకమగుచున్నది బాహ్యసాధనా రూపమైన నిర్మాణములకు ఆంతరంగిక సాధనము ప్రాణముగ నున్నది కర్తవ్యము నెరుగని మనుజులకు బాహ్యసాధనములు సంకల్పసిద్ధికి ప్రయోజనములు కావు,' అని ఒకచోట తేటతెల్లంగా వివరించారు

ఈ పరమార్థాన్ని దృష్టిలో వుంచుకునే వారు నిరంతరవాఙ్మయ సేవకు పూనుకున్నారు

'భారతి, వార, దినపత్రికలను సృష్టించి తద్వారా దేశం నలుమూలలా విజ్ఞానదీపికలు వెలిగించారు

ఆంధ్రవాఙ్మయ రంగంలో శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు ఆడుగుపెట్టేనాటికి దాని స్థితిగతులన్నీ యెంతో శోచనీయంగా వున్నయ్

విజయనగర సామ్రాజ్య పతనంతో, ఆంధ్ర జాతి జాతీయత్వంలో అడుగుపెట్టింది జాతితో పాటు జాతీయ వాఙ్మయ సంస్కృతు లన్నిటికీ కూడా అదే దుస్థితిపట్టి సర్వ నాశనస్థితి కలిగింది అసలు చెప్పుకోదగిన రచనలేలేవు యేకొలదిగానో వున్నా, అవన్నీ కూడా పట్టి ప్రాణంలేని గుడ్డబొమ్మలు పూర్వప్రబంధాల నకళ్లుగా, వ్యర్థమైన పదాడంబరాలతోనూ, అర్థరహితములైన అలంకార పటాటోపాలతోనూ నిండి ప్రజానీకానికి సంబంధంలేని వ్యర్థాలాపాలుగా వుండేవి జాతి సంబంధం ప్రజలకుగాని, ప్రజల బాంధవ్యం వాటికిగాని వుండేదాదు

ఈ స్థితిలో పంతులుగారు తెలిసిన చేతబట్టుకుని, సవ్యసాచిలా ఆంధ్ర వాఙ్మయ రంగంలో ప్రవేశించారు ఏకైక విమర్శకులుగా నిలిచి, విస్పష్టభావ విన్యాసాలతో అధునాతనాంధ్ర వాఙ్మయాభ్యుదయానికి దారితీశారు అధునాతయుగంలో, విశ్వవాఙ్మయ రంగంనుంచి అనేక ప్రవంతులు బయలుదేరి ఆంధ్రవాఙ్మయగంగా లహరిలో లీనమైపోయినై ఆ సంగమ సమయాల్లో యేవిధమైన కల్లోలములు చెలరేగకుండా పరిణామ చెలియలి కట్టలు నిర్మించి ఆ మహాప్రవాహాన్ని విస్తృతమై జాతీయ క్షేత్ర వ్యవసాయమునకు మహా భాగ్యలక్ష్మిగా పరిణమింపజేశారు సంస్కరించారు ప్రాక్తన ధురీణ జాతీయ వాఙ్మయ స్వరూప స్వభావములను సమస్వయ పరచి పురోగమనానికి దారిచూపారు సర్వలక్షణ లక్షితమై ఉజ్జ్వల భవిష్యత్తును ఉపలక్షించుచున్న ఆంధ్ర జాతీయ వాఙ్మయలక్ష్మి శ్రీ వారి శిక్షణ సంస్కారములలో పెరిగిన అల్లారు ముద్దుబిడ్డ

12 వ తేదీ పత్రికలో శ్రీ నాగేశ్వరరావు గారి వర్ధంతి 12 వ తేదీ అని పొరపాటుపడినది, 11 తేదీగా గ్రహింప ప్రార్థన —సం.

ఏప్రిల్ 11వ తేదీవర్ధంతిమహోత్సవం

కథానిక:

"మై శరణార్థీ హూం"

—శర్చిలైట్—

వారం రోజులనుండీ వ్రాద్దామంటే న్యూస్ కవపడక ఏదైనా ఖూనీకేసు తీస్తేనా ఉండకపోతుందా అని నెమన్సు కోర్టుకు హాజరయ్యా దాని ధర్మమంటూ మంచి 'న్యూస్ వాల్యూ'గల తీర్పే ఒకటి దొరికింది. ఈరోజైనా వాగాలేకుండా పోయింది కదా అని అనుకుంటూ ఇంటికి తిరిగి వస్తూంటే వెనకనుండి 'ఘూమారావుగారూ' అని కేక వినిపించింది సైకిలు ఆపి తిరిగిచూచా.

"ఒక్క మాటండీ, ఈవేళగాని రేపుగాని ఒకసారి మా యింటికి వస్తారూ? మా ఆడవాళ్లు మీతో మాట్లాడాలన్నారు" అన్నారు రిక్షాలో వెళ్లుతున్న ఒక వయస్సు మళ్లుతున్న పీడరుగారు పీడరుగారిదివరలో బాగా పరిచితుడైన వ్యక్తే వారి భార్య కూడా మామూలుళ్ళే బాగా చదువుకున్న స్త్రీలలో యొకరనవచ్చును. అపుడపుడు, పత్రిక, వార పత్రికలకు వ్యాసాలు, కథలు వ్రాయడం కూడా కలదు సభలు సమావేశాలలో ముఖ్యంగా స్త్రీలకూ, సాహిత్యానికీ సంబంధించిన వానిలో, తిరుచుపాల్గొంటూ ఉంటే వారు కొంచెం 'ఫార్వర్డు' గా సంఘంలో తిరుగుతూ విశాల దృక్పథంగలదీ అని పేరొందిన వ్యక్తి

"ఆలాగే-వీలు చేసికొని తప్పక వస్తా" నన్నాను అన్న ప్రకారం మరుసాడుదయం 9 గంటకు వారింటికివెళ్లాను నన్నుచూడగానే పీడరుగారు గుమ్మంలో ఎదురుగా వచ్చి ఆహ్వానించి లోపలికి తీసికొనివెళ్లి 'డ్రాయింగ్ రూము' లో కూర్చోబెట్టి, 'ఇదిగో, మనకరస్పాండెంటుగారు వచ్చారు ఏం చేస్తున్నావు' అని పిలిచి, తను పని చూచుకునేందుకు ఆఫీసుగదిలోకి వెళ్లిపోయారు

కొలది నిమిషాల్లోనే సావిత్రమ్మగారు హాల్లోకి వచ్చి, సోఫాలో కూర్చుంటూ, అచ్చునోటీసు ఒకటి నా చేతికిచ్చారు అది ఊళ్లోఉన్న ఒక మాతా శిశుసంరక్షణాలయం వార్షికోత్సవపు నోటీసు

"మీకు ఆహ్వానం యిదివరకే పోస్టు చేశాను. యిప్పుడు స్వంతంగా కూడా యిస్తున్నాను తప్పకుండా రావాలి" అన్నదామె.

ఈ సంరక్షణాలయంతో ఈమెకు సంబంధమున్నట్లు యిదివరకు తెలియదే ఈ సారి ఎందుకింత శ్రద్ధ వహిస్తున్నదా అని అనుకుంటూ "అలాగే, తప్పకుండా, మీ రింతగా చెప్పాలా" అన్నా

నా మనస్సులోని సందేహం పసి కట్టినట్లుగా, 'ఇదివరకు నాకీ సెంటరుతో ఏమీ సంబంధంలేదు గాని మొన్న సెంటరు మేట్రనూ, హెల్త్ఆఫీసరూ వచ్చి ఈ వార్షికోత్సవమంతా మీరే నడపాలి అని బలవంతం చేసి వప్పించారు ఉత్సవం బాగా జరపాలనీ, స్త్రీలను బాగా ఆకర్షించాలనీ, కావలసిన డబ్బుకీ, మనిషికీంగుకీ నే నేమీ తడుముకో అక్కరలేదనీ మరీ మరీ చెప్పడం తల్ల ఈ పెద్దమనిషిని పేరిన్నాను విసా, మేమొంతచేసినా మీరు మాకు ప్రోత్సాహమివ్వండే, అంతా బాగా డిదలో పోసినపన్నీరే గదండీ' అన్నది

"విశేష ప్రదర్శనాలను కూడా కార్యక్రమంలో ఏవైనా ఏర్పాటు చేస్తున్నారా అండీ"

ఇంతలో వీధిగుమ్మంలోంచి "ఓ మాయీ, భగవాన్ ఆప్కే భలాకరే, కుఛ్ మదద్ కరో, హం బంగాల్ సే ఆయీ హుయీ శరణార్థీ హుం" అని కేకవినపడింది గుమ్మంలో సుమారు 50 సంవత్సరాలవయస్సుగల స్త్రీ నిలబడిఉంది బంగాలీల పద్ధతిలో కట్టిన తెల్లనిచీర, చేతిలో ఖద్దరుసంచీ, పండుతమలపాకువంటి రంగు నిండైన విగ్రహం ముఖవర్చస్సుచూస్తే, నిజంగా గొప్పకుటుంబానికి చెంది పెద్దబ్రతుకు బ్రతికిన దానివలెనే ఉంది కండ్లలో కన్పడుతున్న దైన్యం, మాటలలోని గంభీరత చూస్తే ఇచ్చటెత్తి తలకిన దుర్గతి ప్రాప్తించినందులకే స్త్రీ హృదయంలో జరుగుతున్న సంక్షోభం మనకు స్పష్టంగా అర్థమౌతోంది

సావిత్రమ్మగారు వినుగ్గా "తుమ్ ఘబ్ రహో మేఖ్ తేనహీ-హం బాతేం కర్ రహేహైం" అని వచ్చిన ఆమెను గద్దిస్తూ-

"ఏవో చెప్తున్నాం లెండి మీ కళాసమితి తరఫున పురుషులంతా యిదివరలో చాలా నాటకాలు వగైరా ప్రదర్శించారుగా-ఈ సారి మహిళలం స్వంతంగా ఆర్గనైజు చేసుకొని వేయబోయేవి ఏలా ఉంటాయో చూడడాని కైనా మీరు తప్పకరావాలి ఏదో విధంగా పెంటరుమీద ప్రజాదరణ కలిగిస్తే అనేక మంది బీదస్త్రీల కుపకారం చేసినవాళ్ళం అవుతాం" అన్నది.

"సస్నా మత్ కరోమాయీ, దీన్‌దుఖియోం పర్ దయాకరో, హం సబ్‌భోలే ఆప్‌కే యహాఁ ఆశాపడా బాల్ బచ్చేధర్మశాలామేఁ భూఖేపడేహైం, దోచార్ ఆనాదో" అని అన్నది ఆమె మరింత గద్గదికతో అడిగింది ఆమె దీనాలాపం ఎంతకఠినహృదయాన్నైనా కరగించేటంతగా ఉంది- మనీషర్సుతీసి ఒక పావలా యిద్దామని అనుకొంటున్నా ఇంతలో-

"అబ్బ వీళ్ళదొకపీడ క్రింద తయారైంది పట్టుకుంటే వదలరు హిందీమాట్లాడామంటే అసలే వదలరు చచ్చిపోతున్నాం" అంటూ సావిత్రమ్మగారు చివాలున లేచివెళ్ళి-వచ్చి నామెను మొహంమీద కొట్టినట్లు ఫేలేసిన తలుపులు వేసింది

వచ్చిన ఆమె కండ్లనీరుకుక్కుకుంటూ, నిరాశతో, నెమ్మదిగామెట్లుదిగి వెళ్ళడం కిటికీలోంచి కన్పడిశాకు, కడుపులోనెయ్యిపెట్టి కలచినట్లయింది ఇవ్వదలచుకొన్న పావలా కూడా, ఆపరిస్థితిలోయిస్తే, సావిత్రమ్మగారు తన్న వమానించినట్లనుకుంటుం దేమో నని, యివ్వలేకపోయాను.

బీదస్త్రీల సహాయంనిమిత్తమే, ఈ వార్షికోత్సవభారాన్నంతా తలపై వేసుకొన్నానని ఒకక్షణంక్రిందే అన్నవ్యక్తే, తన సర్వస్వాన్నికోల్పోయి, యమయాతనలనుభవించి దీనావస్థలో గుమ్మంలోకివచ్చిన సాటి స్త్రీపట్ల యింతకర్కశత్వం ప్రదర్శించడంలోగల భావవైపరీత్యానికి నిర్ఘాంతపోయాను. ఈలాంటి హృదయంలేనివ్యక్తులు, దయాదాక్షిణ్యాలమీద, వేదికలమీదయిచ్చే ఉపన్యాసాలన్నిటినీ, పత్రికలకెక్కించడం ద్వారా, వీరి నిజతత్వాలను ప్రజలనుండి మరుగుపర్చడానికి సహాయకారి అయ్యే పత్రికావిలేఖరి వృత్తిమీద అసహ్యంతో-చింది.

"రావుగారూ, మీరు తప్పకరావాలి సుమా, యితరపురుషుల నెవ్వరినీ రానీయడంలేదు మీ విలేఖరులని మినహా-మీరూ, ఆఖరుదాకా ఉండి, మా ప్రదర్శనాలమీద మీ అభిప్రాయం యివ్వాలి"అన్నారు సావిత్రమ్మగారు తెగిన సంభాషణ కొస అందుకొంటూ

"అలాగే, తప్పకుండా వస్తాను" అని ముక్తసరిగా జవాబుచెప్పి తిరిగి వచ్చేశాను.

వార్షికోత్సవం ఏర్పాట్లన్నీ సావిత్రమ్మగారి సౌమర్థ్యానికి నిదర్శనంగా ఉన్నాయి ఊళ్ళో పబ్లిసిటి బాగా జరగడంవల్ల వందలకొద్దా స్త్రీలూ, పిల్లలూ హాజరయ్యారు శిశుప్రదర్శనం, ఆరోగ్యపద్ధతుల ప్రదర్శనంకూడా ఏర్పాటు చేయబడింది సభకువచ్చిన అధ్యక్షురాలూ, యితరవక్తలూ గంభీరమైన ఉపన్యాసాలిచ్చారు సావిత్రమ్మగారుకూడా, దేశంలోని దారిద్ర్యము, బీదస్త్రీలు ప్రసవానికి ముందూ తరువాతి సరియైన వసతులులేక పడేపాట్లూ, సంభవించే మాతాశిశుమరణాలూ, మొదలైనవానిని గురించి, శ్రోతల మనస్సులు కరిగించేటట్లు ఉపన్యసించారు నాకు మాత్రం ఉపన్యాసం విన్నంతసేపూ క్రిందటిరోజు అ'శరణార్థి' స్త్రీయొక్క దైన్యమూ, సావిత్రమ్మగారి నిష్ఠుర ప్రవర్తనాకన్నులకు కట్టినట్లుగాఉంది ఉత్సవసందర్భంలో ఫాన్సీడ్రెస్ పోటీలు కూడా ఏర్పాటుచేశారు ఒక్కొక్క ఉపన్యాసం తరువాత ఒక్కొక్క వేషం వస్తూంటే ఒక వైశ్య జమీందారిణి, సమాజంగా మధురమైనకంఠం, సంగీతంలో మంచి ప్రవేశంగల ఆమె, పల్లెటూరి సాహుకారి గృహిణి వేషం వేసి, బొంగురుగొంతుక అభినయింపబోయి, దగ్గు తెచ్చుకొని నవ్వుకుంటూ నిష్క్రమించింది తర్వాత ఒక కాలేజీ విద్యార్థిని, దొరగారివేషం అభినయించబోయి, సిగరెట్టు, చేతికర్ర, ఏది ఏచేత్తో పుచ్చుకోవాలో తెలియక కంగారుపడి, ఆ సందడిలో సిగరెట్టుపొగ లోపలికి పీలవడం, అలవాటులేని విషయం అవడంవల్ల ఉక్కిరిబిక్కిరై అభినయం పూర్తిగా కుండానే ముగింపడం జరిగింది ఇంకా ఎవరెవరో కొన్ని వేషాలు వేశారు

ఈసారి సావిత్రమ్మగారే వేషంమీద వస్తారని చుట్టుప్రక్కల గుసగుసలు ప్రారంభమయ్యాయి ఆవిడ యిదివరకే కోరినట్లుగా, మన అభిప్రాయం యివ్వవలసి ఉంటుందన్న ఊహతో, నేనూ శ్రద్ధతో ఆవిడ రాకకు ఎదురుచూస్తూ కూర్చున్నాను

ఇంతలో వేదిక వెనుకనుండి "ఓ మాయీ, భగవాన్ ఆప్‌కే భలాకరేఁ, కుఛ్ మదద్ కరో, హం బంగాల్ సే ఆయీహుయీ శరణార్థీ హుం" అంటూ, ముమూర్షులు నిన్నటి దినపు శరణార్థినిలా ముస్తాబై, సావిత్రమ్మగారు వేదికమీదికి వచ్చింది అదే దీన స్వరంతో, "హమ్ దీన దుఃఖియోం పర్ దయా కరో దో, చార్ ఆనాదో, థోడా చావల్ దో, పహిసేకో కపడాదో" అంటూ జాలిగొల్పే కంఠంతో వేదికపైన అటూ యిటూ పచారుచేస్తూ తన పాత్ర చాలా సమర్థతతో అభినయిస్తోంది అప్పటవరకూ సంతబజారుగాయున్న సభ ఒక్కసారిగా నిశ్శబ్దమైంది సభలోనివారంతా ముగ్ధులైపోయారు చాలామంది కండ్లు చెమ్మగిలాయి ఒకహిందీ వచ్చినబాలిక ఒక కానీ ప్లాట్‌ఫారం మీదికి విసిరివేసింది దానితో సభలో అన్ని తూలలనుండీ కానులూ, అర్థణాలూ, అణాలూ వేదికమీదికి వర్షం కురిశాయి అభినయం ముగించి సావిత్రమ్మగారు సభకు నమస్కరించేసరికి, వందిరి ఎగిరిపోతోటట్లు చప్పట్లు చరిచారు సభ అంతా-ఈ పోటీలో బహుమతి ఎవరికివ్వాలో సభవారే నిర్ణయించారు-సభ అంతా ఆనందంలో తేలుతోంది నాకు మాత్రం తిల్లో తేళ్లూ, జెర్రులూ ప్రాకుతున్నట్లయింది నిజంగా సర్వస్వమూ కోల్పోయి, దిక్కులేక గుమ్మంలోకి వచ్చిన ఆ దీనురాలికి ఒక్క కానీయైనా యివ్వకుండా, చివరకొక పానుభూతి వాక్యమైనా పలకకుండా, కుక్కను చీదరించుకొన్నట్లు చీదరించి, పంపివేసిన వ్యక్తే, ఆ దీనురాలి వేషాన్ని, ఆమె హృదయమంతా దహించి, వెలికివచ్చిన ఆమె యాచనా వాక్యాల్ని, శ్వోత్కర్షకోసం యీవిధంగా నిస్సంకోచంగా తిస్కరించడం చూడగానే నిర్విణ్ణుణ్ణైపోయాను మానవ స్వభావం ఎంతవరకూ అధఃపతనంకాగలదో అర్థమైంది ఇక అక్కడ ఉండలేక, సావిత్రమ్మగారు సభ పూర్తికాకుండానే వెళ్లిపోయినానని అనుకుంటూనే సంతోషించక తప్పకుండా తేచిపచ్చేశాను.

ఆకర్షణీయమైన శరవేగపు కారు!

రు. 7,775 లకే!

దీని చట్టము, పైభాగము "ఏకైక నిర్మాణమైనందున" అధికబలము, తేలికతూకం, చిరకాల మన్నిక కలిగివున్నాయి.



the superb

morris minor

tourer

అత్యుత్కృష్టమైన

మారిస్ మైనర్ టూరర్

పెద్ద కారుకుగల లక్షణాలన్నీగల ఈ ఆశ్చర్యకరమైనకారు ఆధునిక నిర్మాణ కౌశల్యఫలము కౌరుక్రయం, భరించుఖర్చు స్వల్పం గాలి ఒత్తిడికి తట్టుకొనుశక్తి ముందుచక్రము ప్రత్యేకత, హైడ్రాలిక్ బ్రేకులు, లోన తగిన స్థలము ప్రయాణరుకు అనుకూలమైన ముందుచూపు నీరుచొరని పైకప్పు వైండింగు గ్లాసు కిటికీలుంగలిగి, పెద్ద కారువలె తగురక్షణకూడా యివ్వగలదు.

Addison & Co. Ltd

Madras, Bangalore, Coimbatore, Wellington

డీలర్లు:

విశాఖపట్నం, పిలీ మోటార్ స్టోర్సు. విజయనగరం. తూర్పు గోదావరి' శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్సుపోర్టు కంపెనీ, రాజమండ్రి, కాకినాడ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు. కొచ్చిన్ మోటారు స్టోర్సు. విజయవాడ, నెల్లూరు నెల్లూరు ఆటోమోబైల్సు. నెల్లూరు. కర్నూలు. శ్రీ యస్ గౌరయ్య గారు కర్నూలు బళ్ళారి యం శ్రీ ప్రదర్సు, బళ్ళారి. చిత్తూరు, కడప, అనంతపురం: అరుణ అండ్ కో. కో. మౌంట్ రోడు. మద్రాసు

ముందుచక్రము ప్రత్యేకత — లాక్‌హీడ్ హైడ్రాలిక్ బ్రేక్





ADZ 33

ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లములోనే వుండవలెను.

ఫోన్: 2022